క్లుప్తంగా

ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చాలి



అధికారులతో సమీక్షిస్తున్న నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం

ఆదోని రూరల్ : ప్రభుత్వ ఆశయ సాధనల కోసం ప్రతిఒక్క అధికారి పని చేయాలని ఆదోని నియోజకవర్గ స్పెషల్ అధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. బుధవారం మండలంలోని మదిరెలో నాడు–నేడు కింద జరుగుతున్న పనులు, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఏఓ విజయ్‌శేఖర్‌రావు, ఎంఈఓ శివరాములు, ఏపీఓ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ మాలిక్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్య పాల్గొన్నారు.

రూరల్ సీఐగా నిరంజన్‌రెడ్డి



ఆదోని రూరల్ : ఆదోని రూరల్ సీఐగా నిరంజన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ మహేశ్వర్‌రెడ్డి కర్నూలు రేంజ్‌కు బదిలీపై వెళ్లారు.

ప్రసాద నిలయం ప్రారంభం



ప్రసాద నిలయాన్ని ప్రారంభిస్తున్న పీఠాధిపతి

కౌతాళం: విద్యార్థులందరికి భోజన వసతి ఏర్పాటు చేస్తామని తోంటదార్య మఠం పీఠాధిపతి సిద్ధలింగమహాస్వామి తెలిపారు. మండలంలోని నదిచాగి గ్రామంలో వెలసిన తోంటదార్య మఠంలో విద్యార్థుల కోసం ఉచిత ప్రసాద నిలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు కోసం ఏర్పాటు చేశామన్నారు. పేద విద్యార్థులు ఎవరైనా ఉంటే హాస్టల్‌లో చేరవచ్చన్నారు. మఠం ఉత్తరాది పరమపూజ్య స్వామి బసవలింగస్వామి, భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

ఆదోని టౌన్ : నేటి మొక్కలే రేపటి వృక్షాలని వాటిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం కమిషనర్ ఆధ్వర్యంలో డీఎస్పీ బంగ్లా రోడ్డులోని డివైడర్ మధ్యలో మొక్కలు నాటారు. వైస్ చైర్మన్‌లు నరసింహులు, మహ్మద్‌గౌస్, కౌన్సిలర్లు రాజేశ్వర్ రెడ్డి, ఎంఈ నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మఠంలో మరమ్మతులు పూర్తి

మంత్రాలయం: మండలంలోని తుంగభద్ర గ్రామంలోనున్న శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో కొద్ది రోజులుగా మరమ్మతులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే పనులన్నీ పూర్తయ్యాయని మఠం అధికారులు తెలిపారు. త్వరలోనే శ్రీ మఠంపీఠాధిపతి శ్రీ సుభుధేంద్రతీర్థులు మఠాన్ని సందర్శించి పనులను పరిశీలించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు.

11మంది బైండోవర్

మంత్రాలయం: మాధవరం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 478 లో భూ వివాదం నెలకొంది. పలుమాహెచ్చరించినాదం కొనసాగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తలో భాగంగా పోకి సంబంధించిన ఇరువర్గాల్లోని 11 మందిని చేసినట్లు మాధవరం పోలీసులు తెలిపారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆదోని అర్బన్ : స్థానిక వాల్మీకినగర్‌కు చెందిన నాగరాజు ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులో బైకుపై వస్తూ బుధవారం ప్రమాదవశాత్తు లారీని ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు.. బైకుపై వస్తుండగా లారీని ఢీకొని కింద పడి గాయాల పాలయ్యాయని చెప్పారు. కేసు నమోదు చేసుకున్నట్లు ట్రాఫిక్ పోలీసులు చెప్పారు.

బహుమతుల ప్రదానం

ఆదోని సెంట్రల్: ఆర్బీఐ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ వారు ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఈఓ బి.శివరాములు, కెనరా బ్యాంకు మేనేజరు. రవికాంత్,ఎంఈఓ- 2 శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థి యు. సంతోష్, ఎండీ. సుకుమార్ జెడ్పీ ఉన్నత పాఠశాల పెద్దతుంబళం నుంచిమహమ్మద్‌జిలాన్, టిఎం.సుస్మా. జీవిఎల్ జీహెచ్ పాఠశాల నుంచి సాయి శ్రీగౌరి, నేత్రకు బహుమతులు అందజేశారు.

బ్యాంక్ సేవలను తెలుసుకోవాలి

కౌతాళం: బ్యాంక్‌ల సేవల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంఈఓ శోభారాణి అన్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు స్థానిక జెడ్పీ పాఠశాలలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి హాల్వి జెడ్పీ పాఠశాల, రెండో బహుమతి నదిచాగి విద్యార్థులు సాధించగా మూడవ బహుమతి కింద బదినే హాల్ పాఠశాల ఎంపికైంది. విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

☛ ఇది ఆసుపత్రినో, రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయమో అనుకుంటే పొరబడినట్టే. అక్కడున్న వారంతా.. ఏ ధ్రువపత్రాలకో, పనుల కోసమో రాలేదు. మరెందుకంటారా.. అది ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలోని హెచ్‌ఎం గది. మరి వారంతా ఎందుకలా గుమిగూడారనేది మీ సందేహమా.. అక్కడికే వస్తున్నాం.. తమ పిల్లలను బడిలో చేర్పించడానికి వచ్చిన వారు. మరీ ఇంతలా గుమిగూడాలా అనుకుంటున్నారా.. తమ వంతు రావాలంటే కనీసం మూడు రోజులైనా తిరగాల్సి వస్తుందంటే అతిశయోక్తి కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పించిన వసతులతో బడులు జవసత్వాలను అందిపుచ్చుకోగా.. నాణ్యమైన బోధన, పర్యవేక్షణ కారణంగా సర్కారు బడుల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు బారులుదీరుతున్నారు.



☛ సర్కారు బడుల్లో సాధారణంగా ప్రత్యేక కౌంటర్లు వేసి అడ్మిషన్లు చేసుకోవడం ఇప్పటి వరకు చూసి ఉండరు. అయితే ప్రస్తుతం ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు గత పది రోజులుగా బృందాలుగా విడిపోయి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నారు. వీరిలో కొన్ని బృందాలు దరఖాస్తులు స్వీకరిస్తుండగా మరికొందరు వాటిని పరిశీలించి చివరకు హెచ్‌ఎం వద్దకు పంపుతారు. అక్కడ తమ వంతు వచ్చే వరకు ఇలా బడిలో నిరీక్షిస్తున్నారు. ఇలా రోజూ వందలాది మంది తల్లిండద్రులు, విద్యార్థులతో పాఠశాల పరిసరాలు కిటకిటలాడుతున్నాయి.



సర్కారు స్కూళ్లు.. ప్రవేశానికి బారులు

- ప్రభుత్వ పాఠశాలల్లో భారీగా అడ్మిషన్లు
- తమ పిల్లలను చేర్పించేందుకు ముందుకొస్తున్న తల్లిదండ్రులు
- పట్టణంలోని పాఠశాలల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నా లభించిన ప్రవేశం
- పేరెంట్స్‌తో కిటకిటలాడుతున్న సర్కారు బడుల ఆవరణలు
- సీట్లు లేవంటున్నా వినని జనం
- నాయకులు, అధికారులతో హెచ్‌ఎంలకు ఫోన్లు చేయిస్తున్న వైనం
- నాడు–నేడుతో స్కూళ్లకు వైభవం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలనిస్తున్నాయి. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను తీర్చిదిద్దడంతో సకల వసతులు సమకూరాయి. నాణ్యమైన బోధన, వసతులు కార్పొరేట్ స్కూళ్లను తలపిస్తుండటంతో అడ్మిషన్ల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు బారులు తీరుతున్నారు. నియోజకవర్గంలోని పల్లెల్లో గతంలో కన్నా నాలుగింతలు పెరిగాయి. ముఖ్యంగా ఆదోని పట్టణంలో పలు పాఠశాలలకు రోజుకు వందలాది మంది తల్లిదండ్రులు వస్తుండటంతో అందరినీ చేర్చుకోలేక ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు తలలు పట్టుకుంటున్నారు.

ఆదోని సెంట్రల్: ఆదోని పట్టణంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 89, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 22, ప్రభుత్వ, పురపాలక ఉన్నత పాఠశాలలు 19 ఉన్నాయి.ఆయా పాఠశాలలో 31,952 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు పనుల కింద పాఠశాలల రూపురేఖలను మార్చివేసింది. కార్పొరేటు, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా సర్కారు బడులు ఉండటంతో అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడానికి మొగ్గు చూపుతున్నారు. వసతులతో పాటు జగనన్న విద్యా కానుక క్రింద విద్యార్థులకు మూడు జతల బట్టలు, పాఠ్యపుస్తకాలు షూ,నోట్ పుస్తకాలు వంటి వాటితో పాటు జగనన్న గోరుముద్ద కింద నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ, చిక్కీలు అందిస్తున్నారు.



అడ్మిషన్ల కోసం పురపాలక ఉన్నత పాఠశాల హెచ్‌ఎంతో మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడులకు..

తమ పిల్లలను ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని పాఠశాలలు సీట్లు లేవు అని చెపుతున్నప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు నాయకులు, అధికారుల నుంచి ఫోన్లు చేయిస్తుండటంతో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

☛ నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో గతేడాది 6–10వ తరగతి వరకు 1,912 మంది విద్యార్థులు చదివారు. ఈ సంవత్సరం ఇప్పటికే అరవ తరగతిలో మాత్రమే 350 మంది విద్యార్థులను చేర్చుకున్నారు. ఇంకా చాలా మంది అడ్మిషన్ల కోసం తిరుగుతున్నారు. ఈ సారి 2,200 నుంచి 2,500 మంది వరకు పెరిగే అవకాశం ఉంది.

☛ పురపాలక ఉన్నత పాఠశాలల్లో గత ఏడాది 6–10వపదవ తరగతి వరకు 1,702 మంది విద్యార్థులు విద్యను అభ్యసించేవారు. ఈ ఏడాది అడ్మిషన్లు కోసం విద్యార్థులు తిరుగుతున్నారు. ఇప్పటి వరకు అరవ తరగతిలో 250 అడ్మిషన్లు జరిగాయి. ఇంకా చేరుతూనే ఉన్నారు. చాలా మంది విద్యార్థులు అడ్మిషన్ల కోసం తిరుగుతున్నారు.

☛ ఆర్‌ఆర్ లేబర్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 850 మంది చదువుకున్నారు. ఈ ఏడాది అరవ తరగతిలో 150 మందిని చేర్చుకున్నారు.6–10వ తరగతిలో చేరికలకు విద్యార్థులు తిరుగుతున్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కూడా అడ్మిషన్ల కోసం తిరుగుతున్నారు.

అడ్మిషన్ కోసం తిరుగుతున్నాం



మా కుమారుడు వీరేంద్రను నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించడానికి అడ్మిషన్ కోసం తిరుగుతున్నాము.గతేడాది వరకు భారతి ప్రైవేట్ స్కూల్‌లో చదివించే వాళ్లం. ఇక్కడ చదువు, వసతి బాగున్నాయని చెబుతుండటంతో ఇక్కడికి వచ్చాము.పాఠశాలల్లో వసతులతో పాటు అన్నీ బాగున్నాయి. కనుక పాఠశాలలో చేర్పించాలని మూడు రోజులుగా తిరుగుతున్నాము మా వంతు ఇంకా రాలేదు.

– జయలక్ష్మి, విద్యార్థి తల్లి, ఆదోని

ప్రభుత్వం బడులను మార్చేసింది



ప్రైవేటు, కార్పొరేట్ బడుల్లో వేలకు వేలు ఫీజులు కట్టలేకపోతున్నాం.ఈ క్రమంలో జగనన్న బడులను తీర్చిదిద్దడంతో పరిస్థితిని మార్చేశారు.ఉపాధ్యాయులు కూడా బాగా చదువు చెబుతున్నారని బయట అందరూ అనుకుంటున్నారు. అలాగే అన్ని వసతులు ఉన్నాయి. ఇక పుస్తకాలు, యూనిఫాం, షూ,నోట్‌బుక్స్ ఉచితంగా ఇస్తుండటంతో పాటు మధ్యాహ్నం మంచి భోజనం పెడుతున్నారు. అందుకే మా కుమారుడు హరీష్‌ను వైఎంకే పాఠశాల నుంచి 8 తరగతిలో చేరించడానికి వచ్చాం.

– పద్మావతి, విద్యార్థి తల్లి, ఆదోని

అడ్మిషన్లు జరుగుతున్నాయి



ఈ ఏడాది ఆరో తరగతిలో ఇప్పటికే 300 మంది విద్యార్థులను చేర్చుకున్నాం. 7 నుంచి పదో తరగతి వరకు మరో 50 మంది చేరారు. ఇంకా చాలా మంది వివిధ ప్రాంతాల నుంచి తమ పిల్లలను బడిలో చేర్పించడానికి వస్తున్నారు.గతేడాది కన్నా అడ్మిషన్లు భారీగా పెరిగే అవకాశముంది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలో చేర్పించేందుకు మొగ్గు చూపుతున్నారు. మా ఉపాధ్యాయులు కూడా ఎంతో ఓపికతో అందరికీ సమాధానం చెబుతున్నారు. వందలాది మంది తల్లిదండ్రులతో పాఠశాల పరిసరాలు నిండిపోతున్నాయి. సాధ్యమైనంత వరకు పేద విద్యార్థులందరికీ అడ్మిషన్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాం.

– అలీం సిద్దిఖీ, నెహ్రూ మెమోరియల్ స్కూల్ హెచ్‌ఎం

హత్య చేసిన వారిని శిక్షించాలి



మృతదేహంతో ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు

ఆదోని అర్బన్ : శంకర్‌ను హత్య చేసిన వారిని శిక్షించాలని స్థానిక ఎమ్మిగనూరు సర్కిల్‌లో శంకర్ మృతదేహంతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. మహాజన సోషలిస్ట్ పార్టీ కర్నూలు జిల్లా కన్వీనర్ ఎస్.సుభాష్‌చంద్ర, జిల్లా నాయకుడు బండారి హనుమంతు మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం స్నేహితులే హత్య చేశారని ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. వన్‌టౌన్, టూటౌన్ సీఐలు విక్రమసింహ, శ్రీనివాస నాయక్, ఎస్‌ఐలు, సిబ్బంది వారితో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. ఎమ్మార్పీఎస్ ఆదోని మండల ఇన్‌చార్జి బంఆరి గిడ్డయ్య, పట్టణ మాజీ అధ్యక్షుడు ఎం.జగన్, ఎంఎస్పీ ఆస్పరి మండల అధ్యక్షులు రామాంజనేయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భార్యను చంపిన కేసులో భర్తకు జీవిత ఖైదు



ముద్దాయితో పోలీసులు

ఆదోని రూరల్: భార్యను హత్య చేసిన కేసులో భర్తకు కోర్టు యావజ్జీవకారాగార శిక్ష విధించింది. చిప్పగిరి ఎస్‌ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు.. చిప్పగిరి మండలం డేగులపాడు గ్రామానికి చెందిన దయ్యాల వెంకటస్వామి అలియాస్ వెంకటేష్ 2021 జూన్ 3 తెల్లవారుజామున మద్యం మత్తులో రోకలిబండతో భార్య హైమావతి (32)ని కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. హైమావతి తండ్రి లాలప్ప అలియాస్ లాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు చిప్పగిరి పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు సంతానం. కాగా, హతుడు భార్యను చంపిన కేసులో పెద్ద కుమార్తె అక్షిత, కుమారుడు భరత్ సాక్షులుగా ఉన్నారు. ఆదోని రెండవ అదనపు జడ్జి పి.జె.సుధ విచారణ చేపట్టగా మృతురాలి పెద్ద కుమార్తె, కుమారుడు సాక్ష్యం చెప్పగా కేసు పూర్వాపరాలను పరిశీలించారు. హత్యకు కారకుడైన దయ్యాల వెంకటేష్‌కు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.వెయ్యి జరి మానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా కట్టని పక్షంలో మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారని ఎస్‌ఐ వివరించారు.

ఆణిముత్యాలకు నగదు అందజేత

కోసిగి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదిలో ప్రథ మ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. బుధవారం పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయు లు, ప్రవీణ్, ఆస్మా, రాజారాం ఆధ్వర్యంలో విద్యార్థిను లు,తల్లిదండ్రులకు నగదును అందజేశారు. 10వ తరగతిలో రిజ్వానా 574 మార్కులు, అఫ్రోజ్ బాను 563, అక్షయ 561మార్కులు సాధించారు. వారికి రూ.3వేలు ,రూ.2వేలు,రూ.వెయ్యి నగదు అందించారు.వీరు నియోజకవర్గస్థాయిలో కూడా బహుమతులుపొందారు.

గైర్హాజరైన సెక్రటరీలకు మెమోలు

ఆదోని టౌన్ : మున్సిపాలిటీలోని 6వ వార్డు సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, ప్లానింగ్ సెక్రటరీ, శానిటేషన్ సెక్రటరీ గైర్హాజరైనట్లు గుర్తించారు. విధులకు ఎందుకు గైర్హాజరయ్యారో, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సంజాయిషీ ఇవ్వాలని ముగ్గురికి నోటీసులు జారీ చేశారు.

నూగూరులో డీఎస్పీ పర్యటన

మంత్రాలయం : మండలంలోని నూగూరు గ్రామంలో ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య బుధవారం రాత్రి పర్యటించారు. ముందుగా గ్రామంలోని మారెమ్మవ్వ గుడి వద్ద గ్రామస్తులతో సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలను పెద్దగా చేసుకోకూడదని సూచించారు.

బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి

ఆదోని రూరల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.వెంకటేశులు పిలుపునిచ్చారు. బుధవారం ఆదోని, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం మండలాల పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు పాండవగల్ పాతూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నిర్వహించారు. కేవీ నారాయణ, మల్లయ్య, కె.లింగన్న పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన



మాట్లాడుతున్న కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ఆదోని టౌన్ : స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం రాత్రి కమిషనర్ అధ్యక్షతన మున్సిపల్, రెవెన్యూ, సచివాలయాల ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, డిప్యూటీ తహసీల్దార్ వలి, ఎంఈ నాగభూషణ్‌రెడ్డి, టీపీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కౌతాళం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రమణకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్బారాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని చెప్పారు. తహసీల్దారు రామేశ్వర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి శేషాద్రి, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అన్ని సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో జగనన్న సురక్షపై సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ ఏఓ విజయ్‌శేఖర్‌రావు, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ నాగరాజు పాల్గొన్నారు.

కోసిగి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తహసీల్దార్ రుద్రగౌడ, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ సూచించారు. బుధవారం స్థానిక సచివాలయం -1 కార్యాలయంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ పి. మురళీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గృహసారథులు, వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ ఈరన్న, నాడుగేని నాగరాజు, మాణిక్యరాజు, సచివాలయ కన్వీనర్ల మంగమ్మ, బుల్లి నరసింహులు, ప్రవీణ్ కుమార్, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం



ఆదోనిలో యోగా చేస్తున్న విద్యార్థులు



మాట్లాడుతున్న న్యాయమూర్తి రమణారెడ్డి



మున్సిపల్ కార్యాలయ ఆవరణలో యోగా చేస్తున్న అధికారులు

ఆదోనిరూరల్ : మండిగిరి అమృత సరోవర్ సైట్‌లో బుధవారం ఉపాధి హామీ పథకం అధికారులు పని ప్రదేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏపీడీ లోకేశ్వర్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా ఆ రోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ, ఎంపీడీఓ ఇన్‌చార్జ్ విజయశేఖర్, ఈఓపీఆర్డీ కె.నాగరాజు,రజక సంఘం సెక్రటరీ ముక్కన్న పాల్గొన్నారు.

ఆదోని సెంట్రల్: యోగాతోనే సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని ఎన్‌సీసీ అధికారులు అనిల్ కుమార్, పరిమళ తెలిపారు. బుధవారం స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. నెహ్రూ మోమోరియల్, పురపాలక ఉన్నత పాఠశాల, కాస్తూర్బా, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల నుంచి 250 మంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఈరమ్మ, సుధాకర్ బాబు, నాగరత్న పాల్గొన్నారు.

ఆదోని సెంట్రల్: దైనందిన జీవితంలో యోగా భాగం కావాలని యోగా మాస్టరు బి. వేణుగోపాల్, ప్రకాశ్ రావు తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆర్ట్అండ్ సైన్సు కళాశాలలో బుధువారం కార్యక్రమం చేపట్టారు. జోనాథన్ పాల్గొన్నారు.

ఆదోని టౌన్ : యోగాతో ఆరోగ్యం పదిలమని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. రోజూ యోగా చేయడం వల్ల శారీరకంగానే గాకుండా మానసికంగానూ ఆరోగ్యంగా ఉండొచ్చని ఆయన తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు యోగాసనాలు వేశారు.

మంత్రాలయం: మండలంలోని తుంగభద్ర జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో యోగా డే సందర్భంగా బుధవారం ఉపాధ్యాయుల యోగా ఆసనాలు వేయించారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని విద్యార్థులకు సూచించారు.

కోసిగి: స్థానిక సిద్ధరూఢ శాంతాశ్రమంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. విజయభాస్కర్ నాయుడు, వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించారు.

ఆదోని రూరల్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం స్థానిక రెడ్డీస్ హాస్టల్‌లో ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తులు రమణారెడ్డి, వీరవెంకటలక్ష్మి, న్యాయవాదులు పాల్గొని యోగాసనాలు చేశారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. అసోసియేషన్ నాయకులు అనితాబాయ్, అంజినప్ప, న్యాయవాదులు గిరిధర్, వై.ఆర్.మల్లికార్జున, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోని రూరల్: మండలంలోని పెద్దహరివాణం చెక్ పోస్టు వద్ద ఆదోని పట్టణానికి చెందిన బోయ రాజు అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరికృష్ణ బుధవారం తెలిపారు. 180 ఎం.ఎల్. పరిమాణం గల 96 ప్యాకెట్లు రవాణా చేస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. రాజుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. సీఐ మంజుల, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

స్టీలు షాపులో చోరీ

ఆదోని అర్బన్ : పట్టణంలోని మేదర్‌గేరి కొత్త ఓవర్ బ్రిడ్జి కింద బాలాజీ స్టీల్ షాపులో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. షాపు యజమాని మంజునాథ్ తెలిపిన వివరాల మేరకు.. దుకాణం రేకును వంచి లోపలికి ప్రవేశించి బెంచ్‌కు ఉన్న డ్రాయర్‌లో రూ.15 వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఉదయం యథావిధిగా షాపును తెరిచి చూడగా, బెంచ్ డ్రాయర్ చెల్లాచెదురుగా ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.

సంక్షిప్తం

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఆదోని అర్బన్ : పట్టణంలోని అరుంజ్యోతినగర్ కాలనీకి చెందిన జగదీష్ అనే యువకుడు బుధవారం ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అస్వస్థతకు గురవడంతో బంధువులు ఆదోని ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎలుకల మందు ఎందుకు తాగాడనే విషయం చెప్పడంలేదని, వివరాలు తెలియాల్సి ఉందని బంధువులు చెప్పారు.

పురుగు మందు తాగి మహిళ..

మండలంలోని నాగనాథనహళ్లి గ్రామానికి చెందిన వీరేశమ్మ పురుగుమందు సేవించి బుధవారం ఆత్మహత్యకు యత్నించింది. అపస్మారక స్థితిలో ఉన్న వీరేశమ్మను బంధువులు ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుమందు తాగింది కుటుంబ సభ్యులు చెప్పారు.

అధికారులపై చర్యలు తీసుకోండి

పెద్దకడబూరు : రైతు సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం డివిజన్ కార్యదర్శి మబ్బు ఆంజనేయ కోరారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలతో రైతులు తహసీల్దారు కార్యాలయంలో అర్జీలు పెట్టుకుంటే సంబంధిత తహసీల్దారు, ఆర్‌ఐ వాటిని పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. సర్వే నంబర్ 409లో 7ఎకరాల భూమిని పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఐదుగురు రైతులు సాగుచేసుకుంటున్నారని అయితే ఇప్పుడు మహ్మద్ అనే వ్యక్తి అదే సర్వే నంబర్‌లో తనకూ భూమి ఉందని దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఆ వ్యక్తి సర్వే నంబర్ 410లో భూమిని 40సంవత్సరాలుగా సాగుచేసుకుంటూ ఈ రోజు ఇలా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. అనంతరం తహసీల్దారు వీరేంద్రగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

ఆదోని సెంట్రల్: పురపాలక ఉపాధ్యాయులకు కూడా డిప్యూటీ విద్యాధికారుల పోస్టులు కేటాయించి తమకు న్యాయం చేయాలని పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య పట్టణ శాఖ అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధానకార్యదర్శి జి. బసవరాజు కోరారు. పురపాలక ఉపాధ్యాయుల ముఖ్య కార్యదర్శుల సమావేశం సీనియర్ నాయకుడు దస్తగిరి అధ్యక్షతన బుధవారం జరిగింది. వారు మాట్లాడుతూ పాఠశాలలో పర్యవేక్షణలో భాగంగా స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు మంజూరు చేసినట్లే అర్బన్ లోకల్ బాడి కింద పురపాలక ఉపాధ్యాయులకు ఎంఈఓ-2 మంజూరు చేయాలన్నారు. నాయకులు కోటన్న, చంద్రమౌళి, జ్ఞాన, మద్దయ్య, చంద్రశేఖర్ శర్మ, ఆనంద్, సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.

సన్మానం

కోసిగి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర రెడ్డి అవుకు మండలం ఎంఈఓ-2 గా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. దీంతో బుధవారం బాలుర పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయన ఇటీవల బాలికల ఉన్నత పాఠశాలలో మాథ్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ పదోన్నతిపై బాలుర హైస్కూల్ హెచ్‌ఎంగా ఈనెల 10న బాధ్యతలు చేపట్టారు. వారం రోజుల్లోపే అవుకు ఎంఈఓ-2 కేటాయిస్తూ ఉత్తర్వులు రావడంపై పలువురు అభినందించారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ

కౌతాళం: మండలంలోని బదినేహాల్ గ్రామ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు బుధవారం విద్యాకానుక కిట్లను ఉప సర్పంచ్ ప్రసన్న గౌడ్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు అరుణజ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దకడబూరు : వర్షాకాలంలో రైతులు తమ పొలాలలోని బోర్లు, బోరు బావుల దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ ఏడీ రాఘవేంద్ర సూచించారు. మండలంలోని బసలదొడ్డి గ్రామ సబ్‌స్టేషన్‌లో ఏఈ నాగవేంద్రం ఆధ్వర్యంలో బుధవారం రైతులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఒక్కోసారి బోరు స్టాటర్‌కు లేదా బోరు బావుల మోటర్లకు విద్యుత్ సరఫరా అయ్యి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. జగనన్న కాలనీలలో, సొంత భూమిలో కానీ కట్టుకున్న ఇళ్లకు ఉచితంగా విద్యుత్ మీటర్లు ఇస్తామన్నారు. వైరు, బోర్డు, మీటరు అన్నీ ఉచితంగానే అందజేస్తామని చెప్పారు.